నేటి ధర్నాను విజయవంతం చేయాలి

కార్పొరేషన్/ గంగాధర/ సైదాపూర్, ఆగస్టు 21: ఎలాంటి ఆంక్షలు లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నేడు నగరంతోపాటు ఆయా మండల కేంద్రాల్లో నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. కరీంనగర్ కలెక్టరేట్ ఎదురుగా గురువారం ఉదయం 10.30 గంటలకు ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. అలాగే చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండల కేంద్రాల్లో ధర్నా, రాస్తారోకోలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రకటనలో తెలిపారు. సైదాపూర్ మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాలో పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

సీనియర్ సిటిజన్స్ చట్టం అమలు బాధ్యత కలెక్టర్‌దే

- న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేశ్

కలెక్టరేట్, ఆగస్టు 21: సీనియర్ సిటిజన్స్ సంరక్షణ కోసం రూపొందించిన చట్టాలు అమలు చేసే బాధ్యత కలెక్టర్‌దేనని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేశ్ అన్నారు. జాతీయ సీనియర్ సిటిజన్స్ డేను పురస్కరించుకుని బుధవారం నగరంలోని ఎస్ఎస్ డే కేర్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని వయోవృద్ధుల ఆస్తులు, వారి ప్రాణాలకు భద్రత కల్పిస్తూ, వారు గౌరవప్రదంగా జీవించేలా చర్యలు చేపట్టే అధికారాలు కలెక్టర్‌కు మాత్రమే ఉన్నాయన్నారు. దీనిపై వయోవృద్ధులంతా నేరుగా జిల్లా మెజిస్ట్రేట్‌కు వినతిపత్రాలు అందజేయాలని సూచించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, సీనియర్ సిటిజన్స్ గౌరవాధ్యక్షుడు ఉచ్చిడి మోహన్‌రెడ్డి, సముద్రాల జనార్దన్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల కేశవరెడ్డి, ప్రతినిధులు మోసం అంజయ్య, ఉప్పల రామేశం, రాజాచందర్, శ్రీధర్‌స్వామి, చింతల సత్యనారాయణ, సింగిరెడ్డి లక్ష్మి, రామకృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, జీఎస్ ఆనంద్ పాల్గొన్నారు.

ఎస్ఆర్ఆర్ 'మస్కిటో డే'

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 21: జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మస్కిటో డే నిర్వహించారు. ఈ సందర్భంగా జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎస్ రమేశ్‌బాబు దోమల వల్ల వచ్చే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ ఏ జ్యోతి లక్ష్మి, డాక్టర్ కిరణ్మయి, డి. రవీందర్ రావు, రవళి, కృష్ణ, ఇ.సమత పాల్గొన్నారు.

నగరంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ తీస్తున్న బీఎస్పీ, మాల మహానాడు నాయకులు

శంకరపట్నం: మండల కేంద్రంలో వర్గీకరణకు వ్యతిరేకంగా నినదిస్తున్న మాల మహానాడు నాయకులు

ప్రశాంతంగా ముగిసిన భారత్ బంద్

తెలంగాణచౌక్/వీణవంక/ సైదాపూర్/గంగాధర/ రామడుగు/ చొప్పదండి/ గంగాధర/ శంకరపట్నం, ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ జాతీయ మాల సంఘం పిలుపు మేరకు బుధవారం భారత్ బంద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. నగరంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నిషాని రామచంద్రం, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర చైర్మన్ మేడి మహేశ్ ఆధ్వర్యంలో నాయకులు కమాన్ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ తీశారు. బస్టాండ్ ఇన్, అవుట్ గేట్ ఎదుట బైఠాయించారు. గంట పాటు సాగిన ఆందోళనతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన బస్సులు రోడ్డుపై నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయింది. వన్ టౌన్ సీఐ సరిలాల్ ఆధ్వర్యంలో పోలీసులు బస్టాండ్‌కు చేరుకొని, అక్కడ బైఠాయించిన మాల మహానాడు, బీఎస్పీ నాయకులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు అంజయ్య, మహేందర్, సదానందం, శంకర్, మల్లేశం, ప్రసాద్, నాయకురాళ్లు బండ అనిత, విజయలక్ష్మి, సుజాత, రజినీ, పుష్పలత, లలిత పాల్గొన్నారు. అలాగే వీణవంక, సైదాపూర్, గంగాధర మండల కేంద్రాల్లో వ్యాపార, వాణిజ్య సంస్థలను బంద్ చేశారు. గ్రామాల్లోని విద్యాసంస్థలను మూసివేయించారు. మానకొండూర్ మండల కేంద్రంలోని కరీంనగర్ –వరంగల్ రహదారిపై పల్లెమీద చౌరస్తా వద్ద నాయకులు వర్గీకరణకు వ్యతిరేకంగా రాస్తారోకో నిర్వహించారు. రామడుగు మండల కేంద్రంతో పాటు వెలిచాల, గోపాల్‌రావుపేట తదితర గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. చొప్పదండి పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు నాయకులు పూలమాలలు వేసి, రాస్తారోకో నిర్వహించారు. శంకరపట్నం మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో వర్గీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.

కొత్త ఓటర్ల నమోదు చేపట్టాలి: అదనపు కలెక్టర్

మానకొండూర్ రూరల్, ఆగస్టు 21: కొత్త ఓటర్ల నమోదుతో పాటు ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ సూచించారు. మానకొండూర్ తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ రాజేశ్వరి ఆధ్వర్యంలో బీఎల్వోలు, నియోజకవర్గ పరిధిలోని వివిధ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అక్టోబర్ 18 వరకు డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలన్నారు. మరణించిన ఓటర్ల వివరాలను జాబితా నుంచి తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ నాయబ్ తహసీల్దార్ రాకేశ్, నాయబ్ తహసీల్దార్ సమ్మయ్య, వివిధ రాజకీయ ప్రతినిధులు, నియోజకవర్గంలోని రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన గెల్లు శ్రీనివాస్

హుజూరాబాద్, ఆగస్టు 21: బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ బుధవారం తన బర్త్‌డే సందర్భంగా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్‌ను కేటీఆర్ సన్మానించి, బర్త్‌డే శుభాకాంక్షలు తెలియజేశారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో గెల్లు శ్రీనివాస్

విద్యార్థులు రేపటి లక్ష్యాన్ని నేడే నిర్ణయించుకోవాలి: కెప్టెన్

మాట్లాడుతున్న రాజ్యసభ మాజీ సభ్యుడు కెప్టెన్ వీ లక్ష్మీకాంతారావు

హుజూరాబాద్ రూరల్, ఆగస్టు 21: సింగాపూర్‌లోని కమల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో డాక్టర్ కే శంకర్ ఆధ్వర్యంలో ఫస్టియర్ విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిట్స్ కళాశాలల చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మీకాంతారావు హాజరై విద్యార్థులకు విలువైన సూచనలిచ్చారు. విద్యార్థులు రేపటి లక్ష్యాన్ని నేడే నిర్ణయించుకోవాలని సూచించారు. నాలుగు సంవత్సరాల విద్యను శ్రద్ధతో చదివితే.. నూరేళ్ల జీవితం హాయిగా ఉంటుందని హితవు పలికారు. కళాశాలల డైరెక్టర్ డాక్టర్ కే శంకర్ విద్యార్థులు, తల్లిదండ్రులను ఉద్దేశించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కళాశాలల నియమనిబంధనలు, వివిధ ప్రయోగశాలలు,లైబ్రరీ, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రత్యేకతలు, వివిధ విభాగాల గురించి వివరించారు. కార్యక్రమంలో పొడితల సతీశ్ కుమార్, డాక్టర్ కే. విజయలక్ష్మి, శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలుపు నిర్మూలనపై అవగాహన

కొత్తపల్లి, ఆగస్టు 21 : వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ ఆధ్వర్యంలో వయ్యారి భామ (కలుపుమొక్క) నిర్మూలనపై అవగాహన వారోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఆగస్టు 16 నుంచి 22 వరకు ఈ అవగాహన కార్యక్రమం జరుగనుంది. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. జీ మంజులత మాట్లాడారు. అత్యంత ప్రమాదకరమైన కలుపు మొక్క వయ్యారిభామ అని తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. జీ ఉషారాణి, డా. శ్రావణి, డా. కే మదన్ మోహన్ రెడ్డి, డా. రాజేంద్రప్రసాద్, కరీంనగర్, సిరిసిల్ల రావెప్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి ఆలయంలో జడ్జిల ప్రత్యేక పూజలు

ఇల్లందకుంట, ఆగస్టు 21: ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం హుజూరాబాద్ అడిషనల్ జ్యుడీషియల్ జడ్జి సాయిశ్రీ, అడిషనల్ సివిల్ జడ్జి పద్మ, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి అలేఖ్య ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ అర్చకుడు వారిని శాలువాలతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం జడ్జిలు మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఇక్కడ దేవాలయ అర్చకుడు శేషం వంశీధరాచార్యులు, దేవాలయ సిబ్బంది, మోహన్, మల్లారెడ్డి, సురేందర్‌రావు ఉన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి స్వతంత్ర శాఖ ఏమైంది?

కలెక్టరేట్, ఆగస్టు 21: దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్వతంత్ర శాఖ ఏమైందో చెప్పాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పి.మనోహరాచార్యులు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని రాంనగర్‌లో గల ఆ సంఘం జిల్లా శాఖ కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమాన్ని కాంక్షించి తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఏడాదిన్నర క్రితమే రాష్ట్రంలో స్వతంత్ర శాఖ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సిబ్బంది కొరతను సాకుగా చూపుతూ, ఇప్పటికీ మహిళా శిశు సంక్షేమ శాఖలోనే కొనసాగిస్తున్నదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రత్యేక శాఖ నిర్వహణకు పూనుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేయకతప్పదని హెచ్చరించారు. సమావేశానికి ముందు ఇటీవల మరణించిన పలువురు దివ్యాంగులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రతినిధులు జె.సంపత్, యాటకార్ల రమేశ్, తైదల రాములు, వెంకటస్వామి, అరుణ్‌కుమార్, లక్ష్మి, వి.తేజస్వినితో పాటు ఉమ్మడి జిల్లా నుంచి వందమందికి పైగా దివ్యాంగులు హాజరయ్యారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

ఇల్లందకుంట, ఆగస్టు 21: ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని హార్టికల్చర్ ఏడీఏ శ్రీనివాస్‌రావు తెలిపారు. బుధవారం ఇల్లందకుంట రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు వరికి బదులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో సూర్యనారాయణ, ఏవోలు రాకేశ్, మమత, సంపత్, రైతులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాల్సిందే

హుజూరాబాద్/ టౌన్, ఆగస్టు 21: ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్రంలోని రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని తహసీల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

మండల విద్యాధికారుల నియామకాలు చేపట్టాలి

మానకొండూర్, ఆగస్టు 21: పూర్తిస్థాయి మండల విద్యాధికారులు లేకపోవడం వల్ల పర్యవేక్షణ లోపించి ప్రభుత్వ విద్య కుంటు పడుతున్నదని, వెంటనే ప్రతి మండలానికి మండల విద్యాధికారిని ప్రభుత్వం నియమించాలని డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి కోహెడ చంద్రమౌళి కోరారు. డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ (డీటీఎఫ్) మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ, పెరిగిన ధరలకు అనుకూలంగా ప్రభుత్వం కరువు భత్యం మంజూరు చేయాలన్నారు. ఇప్పటి వరకు నాలుగు విడుతల కరువు భత్యం 14.56 శాతం రావాల్సి ఉందని, దానిని వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సీహెచ్ రామ్మోహన్, మండలాధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పద్మనగర్‌లో షూటింగ్ సందడి

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 21 : జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వయోవృద్ధుల మీద సందేశాత్మక షార్ట్ ఫిలిం షూటింగ్ పద్మనగర్‌లో నిర్వహించారు. కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ క్లాప్ కొట్టగా ప్రారంభించగా, భీమ్‌రెడ్డి హైస్కూల్ కరస్పాండెంట్ భీమిరెడ్డి కెమెరా ఆన్ చేశారు. ఇక్కడ దర్శకుడు రాము మొజిలోజి, నిర్మాత వడుకపూర్ ఆంజనేయులు, నటీనటులు దూలం తిరుపతి గౌడ్, వెన్నెల, మాత, రాజేంద్రప్రసాద్, లక్ష్మీనారాయణ, సంతోష్, బుర్ర నిఖిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో ఆంజనేయ స్వామి విగ్రహం

రామడుగు, ఆగస్టు 21: గోపాల్‌రావుపేటలో వర్షాల కారణంగా ఆంజనేయ స్వామి విగ్రహం పడిపోయే ప్రమాదం ఉందని ఆలయాల పునర్నిర్మాణ కమిటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 11న రోటిగూడెం శ్రీహరి మానస్వామి చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించి ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. స్వామివారి విగ్రహం చుట్టూ గుంతల తవ్వకం పూర్తయిందని, అయితే ఆలయ నిర్మాణం జరుగకుండా కొందరు అధికార బలంతో అడ్డుకోవడంతోనే పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. నాయకులతో అధికారులపై ఒత్తిడితెచ్చినా ఆలయ నిర్మాణం చేసుకోవచ్చని డీఎఫ్‌ఓ సూచించినట్టు తెలిపారు. తీరా విగ్రహం చుట్టూ గుంతలు తవ్విన తర్వాత మరోసారి తన అధికార పరపతి చూపిస్తూ అడ్డుకోవడంతో వర్షాలకు స్వామివారి విగ్రహం పడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణం కోసం కలెక్టర్ త్వరగా విచారణ పూర్తిచేసి, అనుమతులు ఇవ్వాలని కోరారు. ఇక్కడ ఆలయాల పునర్నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు నేరెళ్ల అంజయ్యగౌడ్, దాసరి రాజేందర్‌రెడ్డి, ఎడవెల్లి నరేందర్‌రెడ్డి, ఏగోలపు మల్లేశం, ఎడవెల్లి నర్సింహారెడ్డి, కాసారపు పరశురాంగౌడ్, బుర్ర వెంకటేశంగౌడ్, కట్కూరి మల్లేశం, ఏగోలపు కొమురయ్య, గోపాల్‌రెడ్డి, అనంతరెడ్డి, రత్నాకర్ తదితరులు ఉన్నారు.

కొడుకు మరణం తట్టుకోలేక

తీవ్ర మనస్తాపంతో బావిలో దూకి తల్లి బలవన్మరణం

కనుకమ్మ (70)

శంకరపట్నం, ఆగస్టు 21: కొడుకు మరణం తట్టుకోలేక ఆ తల్లి ప్రాణాలు తీసుకున్నది. శంకరపట్నం ఎస్ఐ కొత్తపల్లి రవి వివరాల ప్రకారం.. మెట్‌పల్లికి చెందిన గడ్డి కనుకమ్మ– మల్లయ్య దంపతులకు ఇద్దరు కొడుకులు, కూతురు. కనుకమ్మ భర్త మల్లయ్య 6 నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. కూతురుకు వివాహం కాగా, చిన్న కొడుకు రాజయ్య (40) మానసిక సమస్యలతో బాధపడుతున్నాడు. ఇటీవల అనారోగ్యంతో మంచం పట్టిన రాజయ్య పరిస్థితి విషమించి బుధవారం ఉదయం ఇంట్లోనే మరణించాడు. కొడుకు మృతితో తల్లి కనుకమ్మ (70) తల్లడిల్లింది. కొడుకు జ్ఞాపకాలను తలుచుకుంటూ మృతదేహంపై పడి రోదించింది. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపం చెందిన కనుకమ్మ ఇంటికి ఎదురుగా ఉన్న ఓ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నది. కనుకవ్వ పెద్ద కొడుకు గడ్డి సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మద్దూరి శ్రీధర్ S/o. అంకూస్ R/o. కార్మానగడ్డ, కరీంనగర్ గారు మార్టిగేజు లోను నిమిత్తము కరీంనగర్ పట్టణంలోని కార్మానగడ్డ, లొకాలిటీలో 130.66 చ.గ.లలో నిర్మితమైన RCC గృహము ఇ.నెం. 6-6-70 గల దానిని నాక్లయింటు HIRA NANDANI FINANCIAL SERVICES PVT.LTD కరీంనగర్ బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించి యున్నారు. లోగడ మద్దూరి శ్రీధర్ గారు ఇట్టి ప్రాపర్టీని మద్దూరి మాధవి (W/o. మద్దూరి శ్రీధర్ D/o. ముత్తమల్ల రామలింగం,) నివాసం: కార్మానగడ్డ గారి నుండి రిజిష్టర్డ్ గిఫ్టుడీడ్ నెం. 7607/2024 ద్వారా పొందినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ రిజిష్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం.5760/2009 మరియు సవరణ దస్తావేజు నెం. 7812/2009 గలవి పోయినవని మద్దూరి శ్రీధర్ గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంట్ల పై గాని లేదా తనఖా పెడుతున్న ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో హీరా నందిని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రై॥లి॥ కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రాసీడు కాగలరు.

సం/- **సాన చంద్రమోహన్**
అడ్వకేట్ (AP/138/1995)
ఫ్లాట్‌నెం.303, శ్రీసాయి ఎవెన్యూ, ముకరంపుర
కరీంనగర్ సెల్: 9666077777,9141499999

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

CHANGE OF NAME

★I, **T. AJAY** S/o. RAMSINGH R/o. 3-1-36, Auto Nagar, Sircilla TG. Changed My Name As **TAKUR AJAY SINGH S/o. TAKUR RAM SINGH** As Per Aadhar & PAN Card.
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

యువకుడి హత్య

- మంగళవారం రాత్రి అశోక్‌నగర్‌లో ఘటన
- బుధవారం ఆలస్యంగా వెలుగులోకి..

రాంనగర్, ఆగస్టు 21: జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ భవనం పై అంతస్తులో ఓ యువకుడు మంగళవారం రాత్రి హత్యకు గురికాగా, ఈ ఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం మధ్యాహ్నం భవనం పైనుంచి దుర్వాసన రావడంతో స్థానికులు వెళ్లి చూడగా, వారికి మృతదేహం కనిపించడంతో వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చనిపోయిన వ్యక్తి ఎండీ ముజాహిద్‌ఖాన్(32)గా గుర్తించారు. క్లూస్ టీం బృందాలతో ఆధారాలు సేకరించగా, ఘటనాస్థలాన్ని టౌన్ ఏసీపీ నరేందర్ పరిశీలించారు. అనంతరం ముజాహిద్‌ఖాన్ కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించి.. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మంగళవారం ముజాహిద్‌ఖాన్‌తో స్థానికుడైన మీర్జా సోఫియాన్‌బేగ్ గొడవపడినట్టు విచారణలో గుర్తించారు. ఈ క్రమంలోనే సోఫియాన్ బేగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ముజాహిద్‌ఖాన్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ సరిలాల్ తెలిపారు.

చట్టబద్ధ పని విధానాలను రూపొందించాలని వినతి

విద్యానగర్, ఆగస్టు 21: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పని చేస్తున్న మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్‌కు చట్టబద్ధమైన పని విధానాలను రూపొందించాలని బుధవారం కరీంనగర్‌లో జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. అలాగే సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ యాక్ట్ 1976ను ఉల్లంఘిస్తున్న ఫార్మా యాజమాన్యాలను శిక్షించాలని, కార్మిక చట్టాల సవరణ పేరుతో కార్మిక హక్కులను కాలరాసే 4 లెటర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి సదానందాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండా శ్రీనివాస్, కరీంనగర్ శాఖ ఉపాధ్యక్షుడు జేఎల్ నరసింహారెడ్డి, సహాయ కార్యదర్శి నరేందర్, సంపత్ రెడ్డి, సభ్యులు హరీశ్, శ్రీనివాస్, ఆనంద్, దేవరాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల డీఏ విడుదల చేయాలి: తపస్

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 21: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) కరీంనగర్ జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం బుధవారం జిల్లా అధ్యక్షుడు కట్ట రాజేశ్వర్ అధ్యక్షతన నగరంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తపస్ రాష్ట్ర కార్యదర్శి, సభ్యత్వ అభియాన్ జిల్లా ఇన్‌చార్జి వొడ్నాల జగన్మోహన్ హాజరయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు, జిల్లా కమిటీ బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తపస్ నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏ వెంటనే ప్రకటించాలని, 54 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలన్నారు. అనంతరం పలువురు విశ్రాంత ఉపాధ్యాయులను సత్కరించారు. ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు, పోలు సత్యనారాయణ, తాటి రాజేశ్వరరావు, జిల్లా, మండల కమిటీల బాధ్యులు ఉన్నారు.

త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

తిమ్మాపూర్, ఆగస్టు 21: రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు రెప్పపాటులో ప్రాణాలతో బయటపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన దూస మణిశంకర్ తన భార్యతో కలిసి మంచిర్యాలలోని బంధువుల ఇంట్లో శుభకార్యానికి హాజరై, బుధవారం తెల్లవారుజామున హైదరాబాద్ వెళ్తున్నారు. ఈ క్రమంలో నుస్తులాపూర్ శివారులో వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కకు కొద్ది దూరం దూసుకెళ్లిబోల్తా పడింది. భార్యాభర్తలు కారులోనే ఇరుక్కుపోయారు. దీంతో మణిశంకర్ డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించగా, ఎల్ ఎండీ బ్లూ కోల్ట్స్ సిబ్బంది నరేశ్, లక్ష్మీనారాయణ ఘటనా స్థలానికి చేరుకొని వారిని బయటకు తీసి వేరే వాహనంలో హైదరాబాద్ పంపించారు. ప్రమాదం నుంచి భార్యాభర్తలు ఇద్దరూ క్షేమంగా బయటపడడంతో ఊపిరి పీల్చుకున్నారు.

కేజీబీవీల్లో 'పరిచయ్' శిబిరం ప్రారంభం

వీణవంక/సైదాపూర్/మానకొండూర్ రూరల్/రామడుగు,